పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## పెద్దపులుగువారి పాలెం గ్రామంలో ఘనంగాఎన్టీఆర్ వర్ధంతి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 19**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పెద్దపులుగువారి పాలెం గ్రామంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం కోమట్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నంగు సాంబశివా రెడ్డి,కోమట్ల కృష్ణ చలపతి రెడ్డి,పరిశా గోపి రెడ్డి, పులుగు సముద్రాలు రెడ్డి,పులుగు పానాకాల రెడ్డి,అక్కల స్వామి రెడ్డి,పులుగు స్వామి రెడ్డి,కోమట్ల రామాంజనేయులు రెడ్డి,అక్కల ముసలా రెడ్డి,వారి శివారెడ్డి,పులుగు శివారెడ్డి,అక్కల నరసారెడ్డి,నంగు నాగిరెడ్డి,కుంచాల కాశీ రెడ్డి మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ హరహరేశ్వర స్వామి వారి

# మహా కుంభాభిషేకం









**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 19**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన గిరి ప్రదక్షణ మార్గంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ హరహరేశ్వర స్వామి వారి మహా కుంభాభిషేకంలో భాగంగా ఈరోజు ఉదయం కలిశ పూజ,పూర్ణాహుతి, స్వామి అమ్మవార్ల కలిసాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగి వేమన పద్యాలు పలకని తెలుగువారుండరని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 19**

యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ఆదివారం యోగివేమన చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ పూలమాలవేసి జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, యోగివేమన తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త మరియు కవి అని అన్నారు. వారి కవితలు సరళమైన భాష మరియు స్థానిక యాసలను కలిగి ఉంటాయన్నారు. అందుకే వారి కవితలు పరిస్థితి చెందాయని అన్నారు. తెలుగువారు వేమన పద్యాలను వల్లేవేస్తూ ఉంటారని అన్నారు. యోగి వేమన జీవిత చరిత్రపై చలనచిత్రం కూడా నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.వి.శివలీల,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సర్కిల్ ఇనెస్పెక్టర్ సుబ్బారావు



**మార్కాపురం పెన్ పవర్ జనవరి 19**

మార్కాపురం సర్కిల్ ఇనెస్పెక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి మిర్చి కోతలకు వెళ్లే రైతు కూలీ కార్మికుల కోసం పరిమితికి మించి ఆటోలో కూలీలను ఎక్కించుకోవద్దని ప్రమాదాలకు కారణం కావద్దని ఈ సమస్యకు పరిష్కారంగా మార్కాపురం వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు తో మరియు మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ తో సమావేశం ఏర్పాటు చేసి మిర్చి కోతలకు వెళ్లే కార్మికులందరికీ కోసం రేపు ఉదయం ఎనిమిది గంటలకుఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామని శ్రీనివాస థియేటర్ వద్ద కాలేజీ రోడ్డు రాఘవేంద్ర ఫర్నిచర్ వద్ద పూల సుబ్బయ్య కాలనీ వద్ద నికరంపల్లె పెద్ద నాగులవరం వద్ద బస్సులు ఏర్పాటు చేశామని మిర్చి కోతలు అయిపోయిన వెంటనే మరల తిరిగి వారిని ఎక్కించుకొని గమ్యస్థానాలకు చేరుస్తామని డిపో మేనేజర్ తెలిపారు ఈ అవకాశాన్ని మార్కాపురంలో కార్మికుల మేస్త్రీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు ఇంకా బస్సులు కావలసిన కార్మికులు మాకుతెలియపరిచినచో ఎన్ని బస్సులైనా ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

## ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్లరాదు. డి.టి.ఓ మురళీమోహన్



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 19**

రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈరోజు తిరుపతి జిల్లా రవాణా అధికారి మురళీమోహన్ మరియు శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఏర్పేడు సమీపంలోని టోల్గేట్ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి.టి. ఓ మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్లరాదని మరియు వాహనానికి సంబంధించి అన్ని రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన రికార్డులు అయిన వాహన పర్మిట్, ఆర్ .సి, ఎఫ్.సి, ఇన్సూరెన్స్ మరియు వాహనం నడిపే వారికి సరియైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రేణిగుంట నుండి నాయుడుపేట వరకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించబడినందున ఆటో డ్రైవర్లు అప్రమత్తతతో వాహనాన్ని నడపాలని, గ్రామాల నుంచి జాతీయ రహదారి కలిసే దగ్గర జాగ్రత్త వహించాలని, అలాగే జాతీయ రహదారి వెంబడి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా ఎడమవైపున ఉన్న లైన్లోనే వెళ్లాలని సర్వీసు రోడ్డు ఉన్న దగ్గర కచ్చితంగా సర్వీస్ రోడ్లో వెళ్లాలని తెలిపారు. ఈ జాతీయ రహదారిపై వాహనాలు అతివేగంగా వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యతిరేక మార్గంలో ప్రయాణించరాదని తెలిపారు. ఎవరైనా నియమ నిబంధనలు ఉల్లంఘించి సరైన రికార్డ్స్ లేకుండా వాహనాన్ని నడిపిన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

## ట్రాక్టర్ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి19**

ప్రాథమిక సమాచారం మేరకు పిట్టలవానిపాలెం మండలం భవనవారిపాలెం చెందిన కొండవీటి వెంకట ప్రసాద్(33)తన ద్విచక్ర వాహనంపై చందోలు నుంచి ఇంటికి వెళ్లే మార్గంలో భవనం వారి పాలెం వద్ద అటుగా వెళుతున్న ట్రాక్టర్ ను ఢీకొనడంతో వెంకట ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం.తన సోదరుడి ఇంట్లో శుభకార్యం ఉండడంతో పనుల నిమిత్తం తిరుగుతుండగా ఈ ఘటన జరగడం గమనార్హం. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు చందోలు పోలీసులు తెలియజేశారు.

## గుంటూరు రైల్వే బోర్డ్ మెంబర్గా నియమితులైన పఠాన్ రాజేష్ ఘనంగా సన్మానం చేసిన ముస్లిం పెద్దలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 19**

కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో గుంటూరు రైల్వే బోర్డ్ మెంబర్ గా నియమితులైన పఠాన్ రాజేష్ ను ముస్లిం పెద్దలు, టీడీపీ ,జనసేన పార్టీ నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా పఠాన్ రాజేష్ మాట్లాడుతూ రైల్వే బోర్డ్ మెంబర్ గా నియమితులు కావడానికి కారణమైన ఎంపీ కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,హైదరాబాద్ వలి,షేక్ జిలాని ,మాడా బుజ్జిబాబు,దిలీప్,షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



## దాన గుణం దాతృత్వం మానవ జీవితంలో ఒక భాగంగా ఉండాలి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 19:**

దానగుణం ,దాతృత్వం మానవ జీవితంలో ఒక భాగమని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇనకోల్లు పోలీసు రావు ఉన్నారు. ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం , చైతన్యం పరుద్దాం అను అంశములో భాగంగా ఆదివారం పెద్ద గొల్లపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గాది వెంకటరెడ్డి గిరిజన కాలనీలో పదిమంది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ పిల్లని స్థానిక పాఠశాల పంపిస్తూ చక్కగా చదివించాలని, చదువు మాత్రమే జీవితాలను బాగు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం శ్రీనివాసరావు, ఐ. నరేంద్ర. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గిరిజన వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేస్తున్న ఈ పోలీసు రావు.

# నేటి నుండి ఉచిత పశుఆరోగ్య శిబిరాలు

మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 19**

నేటి నుండి ఈనెల 31 వరకు మండలం లోని అన్నీ పంచాయతీలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ఇంచార్జి పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ తెలియజేసారు. 20 మాచవరం, కోవూరు 21న పాలూరు, పందలపాడు 22 శ్రీరంగరాజపురం, జిల్లలమూడి 23 మోపాడు, నరిశెట్టివారిపాలెం 24 కొండముదుసుపాలెం, కొండికందుకూరు 25 అనంతసాగరం ,విక్కిరాలపేట 27 మహాదేవపురం, బలిజపాలెం 28 ఓగూరు, కమ్మవారిపాలెం 29కంచరగుంట జి. మేకపాడు 30 పలుకూరు ఆరోగ్య శిబిరం లో దూడలు, గేదలకు డివార్మింగ్ మందులు గొర్రెలు మేకలలో నట్టల నివారణ మందులు బొబ్బ రోగం రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో జరుగును అని వివరించారు. కావున మండలంలోని పశు పోషకులు, గొర్రెల, మేకల పెంపకందార్లు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుధాకర్ తెలియజేశారు.

# త్యాగరాజు సంకీర్తనలు అందరికీ ఆదర్శం

**పొదిలి, పెన్ పవర్ జనవరి 19**

జగత్ ప్రసిద్ధిగాంచిన త్యాగరాజ సంకీర్తనలు అందరికీ ఆదర్శనీయమని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు ఆదివారం రాత్రి పొదిలిలోని త్యాగరాజ నగర్ లో సుప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి ఆరోధోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయలక్ష్మి మాట్లాడుతూ తన సంకీర్తనల ద్వారా భగవంతుడికి చేరువై మోక్ష ప్రాప్తి పొందిన మహనీయుడు కాకర్ల త్యాగరాజ స్వామి అని ఆమె కొనియాడారు అటువంటి మహనీయుని అడుగుజాడల్లో నడవడం ద్వారా మోక్ష ప్రాప్తి పొందాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.



# మంచోడు క్రీడా ప్రేమికుడు తాటిపర్తి

# యర్రగోండపాలెంకు రావడం ఆదృష్టం

భారి స్దాయి క్రికేట్ టోర్నమెంటు నిర్వహించిన తాటిపర్తి అభినందనీయుడని పలువురి ప్రశంస

టి సి ఆర్ క్రికేట్ టోర్నమెంట్ కు రాష్టస్దాయిలో ఆదరణ వచ్చింది .బూచేపల్లి

వైసిపి పార్టి నేర్పిన సేవ తత్పరత,క్రమశిక్షణ మాకు మార్గదర్శకం..చేవిరెడ్డి హర్షిత్ రెడ్డి

నియోజకవర్గంలో మరిన్ని క్రీడలు ,పోటిపందేలు నిర్వహిస్తానన్న ఎమ్మేల్యే తాటిపర్తి -క్రికేట్ నిర్వహనపై నియోజకవర్గ యువకుల హర్షాతి అభినందనలు









**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగోండపాలెం పెన్ పవర్ జనవరి 19**

ప్రకాశం జిల్లాలో వేనుకబడిన యర్రగోండపాలెం నియోజకవర్గం వైయస్సాఆర్ సిపికి పట్టు సడలేదని,మరో పులివెందుల అనే పేరును స్వంతం చేసుకుందని.జిల్లాస్దాయిలో జరుగుతున్న క్రికేట్ టోర్నమెంటులలో ఎంతమంది కెప్టన్లు ఉన్న ,అందరికి కెప్టన్ గా మారి టిసిఆర్ టోర్నమెంటును ద్విగిజయం చేయడం అభినందనీయమని జిల్లా వైయస్సాఆర్ సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంట్ ఫైనల్స్ ముగిసిన సందర్భంగా విజేతలకు ఆయనతో పాటు ఒంగోలు పార్లమెంటు పర్యవేక్షకులు చేవిరెడ్డి బాస్కరరెడ్డి తనయుడు చేవిరెడ్డి హర్షిత్ రెడ్డి ,ఎమ్మేల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసారెడ్డి మాట్లాడుతు అతి తక్కువ కాలంలో లక్షల మంది ప్రజల మనసుదోచుకున్న మంచోడు తాటిపర్తి చంద్రశేఖరన్నఅని,ఎవరైన ఫ్రైజ్ మని ఇచ్చి తప్పుకుంటారని క్రికేట్ ప్రేమికుడు అన్ని తానై క్రీడలు నిర్వహించడం యువతకు ప్రోత్స హించే ప్రయత్నమని అభినందించారు. జగనన్న మంచోడు పార్టి ఆశయాలకు కట్టుబడి,జగనన్న అజెండే జెండా అని నమ్మిన వ్యక్తిని యర్రగొండపాలెంకు పంపారని అన్నారు.యర్రగోండ పాలెంలో నిర్వహించిన టిసిఆర్ క్రికేట్ టోర్నమెంటులో,క్రీడల నిర్వహణకు స్దలం ఇవ్వకుండా టిడిపి నాయకులు అడ్డుకోవడంలో వారి కుట్ర బుద్ది బయటపడిందని విమర్శించారు. పశ్చిమ ప్రకాశం ప్రజలకు జగనన్న అంటే అభిమానం ఎక్కువని,తాము కూడా జగనన్నను ఆదర్శంగా తీసుకున్నామని అన్నారు. యువ నాయకుడు చేవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతు యర్రగొండపాలెంలో జరిగిన టిసి ఆర్ క్రికేట్ టోర్నమెంట్ రాష్టు వ్యాపితంగా పేరు గడించిందని,ఏడు రోజులపాటు క్రీడలు నిర్వహించడం అంటే ఒక వ్యవస్ద త్యాగపూరితంగా పనిచేస్తేనే అని, జగనన్న సైనికులకు ఆ క్రమశిక్షణ ఉందని అన్నారు.జగనన్న ప్రభుత్వంలో క్రీడా కారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా అని క్రిడా స్పూర్తిని నింపారని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు మానాన్నను ఆదరించారని,ప్రజలందరికి చేవిరెడ్డి కుటుంభం నుండి మద్దతు ఉంటుందని అన్నారు. ప్రేమ ఆప్యాయతలు ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని చేవిరెడ్డి కుటుంభం తోడుగా ఉంటుందని తెలిపారు.రాష్టు అధికార ప్రతినిధి స్దానిక ఎమ్మేల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు సంక్షేమ పధకాలతో రాష్టంలో అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన జగన్న పాలన రాష్టు ప్రజల మదిలో సుస్దిర స్దానం పొందిందని,నేటి కూటమి ప్రభుత్వం వచ్చాక దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు.సంక్రాంతి పండుగకు రాష్టంలొ కూటమి ప్రభుత్వ తీరువల్ల పండుగ కళ తప్పిందని,యర్రగొండపాలెంలో క్రికేట్ క్రీడతో పండుగ వాతవరణం నెలకొల్పుకున్నామన్నారు.వై యస్సాఆర్ సిపి అంటేనే ఓ నమ్మకం ఓ భరోసా ఉందని, యువ క్రీడా కారులు క్రికేట్ టోర్నమెంటును అభినంధించడం శుభపరిణామమని,ఇదే స్పూర్తితొ మరిన్ని క్రీడలు నిర్వహిస్తామన్నారు.నియోజకవర్గంలొ జరుగుతున్న అవినీతి ,అక్రమాలను అడ్డుకుంటామని కూటమినాయకుల లూటిలను బహిర్గతం చేస్తామన్నారు,అవినీతిని ప్రశ్నించే తమ పార్టినాయకులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని,తనపై కూడా దోర్నాలలో కేసు నమోదు చేసారని ప్రజలకు మంచి చేయడంలో భయపడే ప్రసక్తి లేదన్నారు. అనంతరం టిసి ఆర్ క్రికేట్ టోర్నమెంటులో పాల్గోని విజయం సాధించిన విజేతలకు వారు విన్నర్ కప్ ను అందించి బహుమతి ఫ్రైజ్ మణిని అందజేసారు.ఈ కార్యక్రమంలో అయిదు మండలాల కన్వీనర్లు ,సర్పంచులు,నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# అమిత్ షా రాక సందర్భంగా విజయవాడలో నిరసన




**కందుకూరు పెన్ పవర్, జనవరి 19:**

ఆంధ్రప్రదేశ్ లో అమిత్ షా పర్యటన సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ, రైతు, దళిత, గిరిజన,ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో అంబెడ్కర్ స్మృతి వనం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమం లో ఆమ్ ఆద్మీ పార్టీ జోన్ సి కోఆర్డినేటర్ నేతి మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశ హోంమంత్రికి భిన్నత్వం లో ఏకత్వం అన్న సిద్ధాంతం ఉండాలిసిన పరిస్థితులలో తాత్కాలిక రాజకీయాల కోసం ప్రజల మధ్య విభజన వాదాన్ని బలం గా నమ్మిన వ్యక్తి హోంమంత్రి గా ఉన్న పరిస్థితులు ఉన్నాయని జరుగుతున్న పరిణామాలను చుస్తే అర్ధం అవుతుంది అని అన్నారు.దేశ రాజ్యాంగాన్ని కాపాడ వలసిన బృహత్తర బాధ్యత లో ఉన్న అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెడ్కర్ మీద అవమానకరంగా మాట్లాడిన పరిస్థితి అంటే రాజ్యాంగం మీద రాజ్యాంగాన్ని నిర్మించిన నిర్మాత మీద ఎంతలా గౌరవం ఉందొ అర్ధం అవుతుంది అని అన్నారు.కాశ్మీర్ ఫైల్స్ కేరళ ఫైల్స్ అంటూ దేశం లో ముస్లిం లను ఉగ్రవాదులుగా చూపించే సినిమా నిర్మాతల మీద అలాగే డైరెక్టర్ ల మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే భిన్నత్వం లో ఏకత్వం అన్న సిద్ధాంతం కన్న విభజించు పాలించు అన్న సిద్ధాంతాన్ని నమ్మిన కరుడు గట్టిన విభజన వాదిచేతిలొ దేశ భద్రత ఉండటం దురదృష్టం అని అన్నారు. గత 40 రోజుల నుంచి పండిన పంటకు మద్దతు ధర కోసం పోరాడుతున్న జాతీయ రైతు నాయకులైన జగజీత్ సింగ్ దల్లేవాల్ గారి ఆరోగ్యం క్షీణించడంతోపాటు ఇప్పటికే ఒక రైతు చనిపోయిన పరిస్థితులలో కూడా స్పందించకపోగా ఖలిస్థాన్ ఉగ్రవాదులు అని హేళన చేస్తున్న బీజేపీ కార్యకర్తల ఎలాంటి చర్యలు తీసుకొని విధానం చూస్తుంటే ఈ దేశాన్ని ఏకత కోసం కృషిచేసిన సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వృధా కాబోతుందని అని అన్నారు. ఇన్ని సుగుణాలు ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పోటీపడి మరి కూటమి అధినేతలు విందులు ఇవ్వడం ఇంకా పొగడం చూస్తుంటే కార్మిక కర్షక లౌకిక వాద నినాదంతో పార్టీ పెట్టిన అన్న నందమూరి తారకరామారావు ఆత్మ క్షోభిస్తుందని అన్నారు. రాష్టము లో యువజన శ్రామిక కర్షక పేర్లు పార్టీ లో పెట్టుకున్న వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వైస్ జగ్మోహన్ రెడ్డి ఢిల్లీలో రైతుల ఉద్యమం మీద ఒక్క మాటకూడా మాట్లాడని పరిస్థితి అంటే అర్ధం రాష్టము లో ఈ రెండు పార్టీ లు కార్మిక కర్షక నినాదం వదిలి అధికారం కోసం బీజేపీ భజన అనే నినాదంతో ముందుకు వెళుతున్నాయని అన్నారు.ఈ దేశంలో బీజేపీని నిలువరించగలిన ఏకైక పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ నే అని అన్నారు ఇప్పటికైనా ఈ రాష్టంలో రైతులు బహుజనులు మైనారిటీలు కలిసి కట్టుగా మార్పుకోసం ప్రయత్నించకపోతే ఈ రాష్ట్రాన్ని బీజేపీ పార్టీ ఏజెంట్లు అయినా టీడీపీ, వైస్సార్సీపీ, జనసేన లు కర్షక శ్రామిక వాదానికి సమాధి కట్టి బీజేపీ కోసం ప్రజల మధ్య దేశాలు రెచ్చగొట్టి ఆ మంటలలో చలికాచు కుంటూ ఈ దేశాన్ని రాచరికం వైపు తీసుకోబోతున్నారని అన్నారు.

# అమిత్ షా పర్యటనపై సీపీఎం నిరసన

**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జనవరి 19**

పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలనీ, ఆయన్ను మంత్రి పదవి నుంచి ఉద్వాసన పలకాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. గో బ్యాక్ అమిత్ షా అంటూ నినాదాలు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, నాయకులు పెనగడం గురవయ్య, వెంకటేష్, రాధమ్మ, రాపూరు సుబ్రమణ్యం, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.




పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు




# సంఘం ముసుగులో భూ కబ్జా

## చోద్యం చూస్తున్న అధికారులు

## రెడ్డి సంఘం ముసుగులో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాహా







సర్వే నెం : 413-A2 పూర్తి విస్తీర్ణం : 1.0
సాగుకు పనికి రాని విస్తీర్ణం : 0.0
సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం : 1.0
భూమి స్వభావం : పట్టా
శిస్తు (రూ.) : 1.0 భూమి వివరణ : మాగాణి
జల ధారము : చెరువు ఆయకట్టు విస్తీర్ణం : 0.0
ఖాతా నెంబరు : 641
అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) : 1.0
పట్టాదారు పేరు కూరపాటి ఆదినారాయణరెడ్డి
(తండ్రి/భర్త పేరు) : (పెద వీరారెడ్డి)
అనుభవదారుని పేరు కూరపాటి ఆదినారాయణరెడ్డి
(తండ్రి/భర్త పేరు) : (పెద వీరారెడ్డి)
అనుభవ స్వభావం : గుంట
రిమార్కులు :

**కావలి పట్టణంలోని వెంగయ్య గారి పాలెం లో బైపాస్ రోడ్డు కి కుత వేటు దూరములో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని సమాజంలో పెద్దమనిషిగా చలామణి అవుతూ, రెడ్డి సంఘం నాయకుల మని చెప్పుకుంటూ... కోట్లు విలువచేసే గుంట పోరంబోకు ప్రభుత్వ భూమిని ఏకంగా ఆక్రమించేసి అక్కడ పెద్ద భవంతిని కూడా నిర్మించారు.**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కావలి జనవరి 19:**

వివరాల్లోకెళ్తే కావలి పట్టణంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ నాయకుడు గత వైసిపి ప్రభుత్వం హయాములో అధికారులతో కుమ్మక్కై తనకున్న 5 ఎకరాల పట్టా భూమిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేసి తను మాత్రం ఎం చెక్క ప్రభుత్వ భూమిని ఆక్రమించి దానిలో ఎటువంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఎవరైనా అడిగితే మాకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంలో ఈ పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారు చేరి వారికి వారు ఆక్రమించిన భూములు కి ఎక్కడ ఆపద రాకుండా రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో అధికారులను మభ్యపెట్టి మాయచేసి ఇలాంటి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ప్రజలకు ప్రభుత్వ అధికారులకు తెలిసినప్పటికీ కూడా తెలియనట్టు మౌనంగా ఉండడం లో అంతర్యం ఏమిటి అని కావలి నియోజక వర్గ ప్రజల మిలియన్ డాలర్ల ప్రశ్న కావలి పట్టణంలో ఇలాగే రెడ్డి సంఘం పేరు చెప్పుకొని కావలి చెరువు దగ్గర ఉన్న గిరిజన కాలనీ లో రెడ్డి సంగం నాయకులమని చెప్పుకుంటూ అక్కడ బహుళ అంతస్తులు ఇదే క్రమంలో కట్టినప్పటికీ అధికారులు ఎన్నిసార్లు వాటిని పర్యవేక్షించినప్పటికీ వాటి మీద చర్యలు తీసుకోకపోవడం ఏమిటి అని ప్రజలు ప్రజా సంఘాలు ఘోషిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలో మరియు నియోజకవర్గాల్లో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఆక్రమించిన వారు సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారే అదే సామాన్య పేద ప్రజలు వారు ఉండడానికి ఒక నివాసం ఏర్పరచుకుంటే ఉన్నత అధికారులు మాత్రం హుటా హుటిన వచ్చి వాటిని తీసివేయడం జరుగుతుంది కానీ బహుళ అంతస్తులు కట్టి కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వీరిపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని మిలియన్ డాలర్ల ప్రశ్న.. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, కావలిలో ఆక్రమిత అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణంపై దృష్టి సారించాలని స్థానికులు, ప్రజా సంఘాలు, విపక్షాలు కోరుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఈ ఆక్రమిత కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలోని అధికారానంది కుంబాభిషేకం











**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 19**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన ద్వారం కంచుగడప వద్ద ఉన్న అధికారానంది కుంబాభిషేకంలో భాగంగా ఆదివారం నాడు ఉదయం కలిశపూజ పూర్ణాహుతి అధికారానంది అభిషేకాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో అభిషేకం గురుకుల్ సురేష్ గురుకుల్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి,డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్,ముఖ్య అర్చక ఎస్.ఎం.కె శ్రీనివాస్ గురుకుల్,పౌరోహితుడు అర్ధగిరి మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన ఎంజిఎం గ్రూప్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 19**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడ నోవటల్ హోటల్ నందు శ్రీకాళహస్తి ఎంజిఎం సంస్థల గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి, శ్రీకాళహస్తి మహా శివరాత్రి ఉత్సవాలకు వారిని రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రులు కింజవరపు రామ్మోహన్ నాయుడు మరియు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తికి ఆహ్వానించినా ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్. కేంద్ర మంత్రులు స్పందించి శ్రీకాళహస్తికి వచ్చినప్పుడు ఎంజీఎం హాస్పిటల్ ని మరియు ఎంజిఎం విద్యాసంస్థలను సందర్శిస్తామని తెలియజేశారు.








# పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం

## ఆరుపదుల వయసులో పూర్వ విద్యార్థుల సందడి.







**పెన్ పవర్ పామూరు జనవరి 19**

పట్టణములోని అనిల్ గార్డెన్స్ నందు ఆదివారం ఎస్ ఎస్ సి 1978-1979 పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం పూర్వ విద్యార్థులు సందడి చేస్తూ కోలాహలంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రముఖ ఉద్యోగాలు అనేక హోదా ఉన్నవారు హాజరయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలనందుకు వెళ్లి అక్కడ ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు ఓ సింగయ్య కు విద్యార్థులు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు తీపి జ్ఞాపకాలని వారు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాలని వివరించి నెమర వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు దంపతులుగా విచ్చేసిన వారికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం శర్మ, లక్ష్మీ రాజ్యం, రాజన్ బాబు, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రమణారావు, ఎం మోహన్ రావు, నర్సారెడ్డి, సుబ్రహ్మణ్య శర్మ, ఆంజనేయులు ఆంజనేయులు, విజయలక్ష్మి కుమారి, గౌస్ బాషా, రఫీ అహ్మద్, నాయిబ్ రసూల్, మౌలాలి, ఖాదర భాష, బాల నరసింహ, రాయవరపు మాలాద్రి, నర్సారెడ్డి, వెంకటేశ్వర్లు, జాకప్ డేవిడ్, వరప్రసాద్, కే, వెంకట రామిరెడ్డి, వెంకటేష్ రెడ్డి, ఎన్ వి ఎస్ దీక్షితులు, జగదాబి మాల్యాద్రి, ఈ మాలకొండ రెడ్డి, విజయలక్ష్మి, రంగనాయకులు, శివ ప్రసాద్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, మరియు జూనియర్ కాలేజ్ ప్రధానోపాధ్యాయులు గుత్తి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కందుల



**పొదిలి, పెన్ పవర్ జనవరి 19**

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక యువకుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సాయం చెక్కును మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అంద చేశారు పొదిలి పట్టణానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ అనే పేద కుటుంబానికి చెందిన యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయాన్ని అందజేసేందుకు కృషి చేశారు ఆదివారం నాడు నారాయణరెడ్డి తన చేతుల మీదుగా లబ్ధిదారుడు జాకీర్ హుస్సేన్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయ చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మహమ్మద్ గౌస్, ముల్లా రబ్బాని, ఎం గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా సముద్రాల వెంకటేశ్వర్లు

**పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు.**
**వెంకటేశ్వర్లు ను అభినందించిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 19**

కొమరోలు మండలం ఆర్యవైశ్య సంఘానికి నూతన అధ్యక్షులుగా సముద్రాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఆర్యవైశ్యులు సముద్రాల వెంకటేశ్వర్లును మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో వాసవి మాత ఆశీస్సులతో మండల ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి, కన్యకాపరిచిన దేవి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు . వాసవి మాత కరుణాకటాక్షాలు ఆర్యవైశ్యుల అందరిపై ఎల్లవేళలా ఉండాలని వాసవి మాతను ప్రార్థించారు. ఆ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మండల ఆర్య సంఘ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సముద్రాల వెంకటేశ్వర్లు ను అభినందించారు. ఆ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పెద్ద శెట్టి రమణయ్య, తుమ్మలపెంట వెంకటరమణయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పార్లమెంటు సాక్షిగా క్షమాపణ చెప్పి ఆంధ్రకు రావాలని సిపిఎం పార్టీగా డిమాండ్

**దొనకొండ జనవరి 19 పెన్ పవర్**

మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ బొమ్మ వద్ద దొనకొండ మండల సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా అంబేద్కర్కు క్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దొనకొండ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ 18. 12.2024వ తేదీన రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవహేళన చేసి మాట్లాడిన మాటలను, చేసిన వ్యాఖ్యల వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలి. అంబేద్కర్ అవమానిస్తే దేశము సహించదు. భారత రాజ్యాంగ నిర్మాత దేశానికి దిశ నిర్దేశము చేసిన మహానీయుడు. అంబేద్కర్ పేరును ప్రస్తావించడానికి ఎంతో గౌరవంగా భావిస్తారు. కోట్లాదిమంది దళితులు, అనగార్నవర్గాలు, మైనార్టీ ప్రజల ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక అని అన్నారు. కేంద్రం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయటానికి పూనుకున్నది. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారికి క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలి. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, సిఐటియు మండల అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, వీరవెంకటపురం కార్యదర్శి కోలా కిరణ్




కుమార్, మండల సిఐటియు నాయకులు మాలపోలు అంజిబాబు, దొనకొండ మండల కే వి పి ఎస్ కుల వివక్షత పోరాట సంఘం అధ్యక మేళం సంతోష్ కుమార్ పురుషోత్తం కాశయ్య మేళం ఉదయ్ కుమార్ జొన్నలగడ్డ ప్రసాద్ రావు ఎర్రగుంట్ల నాథన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ చానల్ కల్పించాలి

వార్డు గ్రామ సచివాలయాల శాఖ మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం అందజేసిన ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు.
సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి



**కొమరోలు పెన్ పవర్ జనవరి 19**

గ్రామ వార్డు సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరుతూ గ్రామ వార్డు సచివాలయాల శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంఘం ప్రతినిధులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సంఘం అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ రాష్ట్ర ఇంజనీర్ల సంఘం ఉపాధ్యక్షులు పివి శివ సూర్య తేజ, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కే రవీంద్ర ,అసోసియేటెడ్ అధ్యక్షులు మనోజ్, అఖిల్ తదితరులు ఆదివారం మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు పదోన్నతులు కల్పించేందుకు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు మంత్రిని శాలువా పూలమాలతో సన్మానించి వినతిపత్రం అందజేశారు .ఆ సందర్భంగా మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించేందుకు ప్రమోషన్ ఛానల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఆ మేరకు సంఘం ప్రతినిధులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## జువ్విగుంట గ్రామంలో కోడిపందాలపై పోలీసుల దాడులు



**పొదిలి, పెన్ పవర్ జనవరి 19**

మర్రిపూడి మండలంలోని జువ్విగుంట గ్రామంలో ఆదివారం నాడు పోలీసులు కోడిపందాలపై దాడులు జరిపారు ఈ సంఘటనలో కోడిపందాలు నిర్వహిస్తున్న పదిమందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి వద్ద నుండి 6,500 నగదు, నాలుగు కోళ్లను కూడా స్వాధీనపరుచుకున్నారు ఈ సంఘటనపై మర్రిపూడి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షా ను విమర్శించే అర్హత మీకులేదు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

కేంద్ర హోం మంత్రి అమిత షా ను కాంగ్రెస్ అధ్యక్షులు షర్మిల విమర్శించడం సహహేతుకం కాదని ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు,బీజేపీ నాయకులను విమర్శించడం తప్ప లేదు, అని బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ పేర్కొన్నారు . విమర్శించే ముందు విచక్షణ మర్చి పోరాదన్నారు . రావటానికి ఎంతో మేలు చేస్తున్న మరచి విమర్శించడం మాను కావాలని షర్మిలమ్మకు కోరారు, ఈ రాష్ట్రానికి రెండు లక్షల కోట్ల అభివృద్ధి నిధులను మంజూరు చేసిన భారతీయ జనతా పార్టీ ది ఘనత యని ,విశాఖ ఉక్కు అభివృద్ధికి 1,140 కోట్లు కేటాయించి ఈ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి భారతీయ జనతా పార్టీ నిరూపించిందన్నారు . కాంగ్రెసు ప్రభుత్వా లు ఉన్న రాష్ట్రా లలో ప్రగతి, పథకాల అమలు ఒక్కసారి పరిశీలించి బేరీజు వేసుకుని విమర్శలు చేయాలన్నారు . ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమిని చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారన్నారు మీ వ్యాఖ్యలను విరమించుకోవాలని ,అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి అడ్డుకుంటే మీ పార్టీ ని ప్రజలు ఛీత్కక రించుకుంటారని తెలిపారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బిజేపీ అధ్యక్షులు ఉదయ శంకర్



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

కేంద్రమంత్రి శ్రీ కిషన్ రెడ్డి ని గిద్దలూరు బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు . ఈసందర్భంగా గిద్దలూరు లోని పలు సమస్యలనుమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమైన రాచర్ల గేటు రైల్వే బ్రిడ్జి గురించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి వివరించారు స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రైల్వే కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరస్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు అప్పిశెట్టి తెలిపారు.